
# పరిష్కారం

పాలజిలి శివేణు



ఆ చిన్న స్టేషన్లో రైలు ఆగింది ...

"శ్యామూ! మెల్లగా దిగమ్మా!" అంటూ శ్రీనివాసయ్య కుడిచేత్తో ఒక ట్రంకు పెట్టెను పట్టుకొని ఎడమచేతిని శ్యామల దిగేందుకు ఆసరాగా చాపి, నెమ్మదిగా 'కంపార్ట్మెంట్' లోంచి దిగాడు. వెనగ్గా రామలక్ష్మమ్మ దిగింది.

"దండాలండీ! పంతులుగారూ!" అంటూ సింహాద్రి ముందుకొచ్చి శ్రీనివాసయ్య చేతిలోంచి ట్రంకుపెట్టెను అందుకొన్నాడు. రామలక్ష్మమ్మ దగ్గర నుంచి బుట్టలందుకోబోయాడు కాని ఆమే యివ్వలేదు. ఏవరన్నట్టు శ్రీనివాసయ్య వైపు చూసింది రామలక్ష్మమ్మ.

"చౌదరిగారి పాలేరు" అంటూ రామలక్ష్మమ్మతో అన్నాడు శ్రీనివాసయ్య.

రైలు మెల్లగా కదులుతూంటే నోరెళ్లబెట్టి చూస్తున్న శ్యామల భుజం మీద చేయేస్తూ "ఏమ్మా! ఇక కదలవా! మళ్లీ రైలెక్కుదామేంటి?" అంటూ శ్రీనివాసయ్య ముందుకు కదిలాడు.

శ్యామల చిన్నగా నవ్వింది. బుగ్గన పడ్డ సొట్టతో బంగారు బొమ్మలా మెరిసిపోతోంది.

రామలక్ష్మమ్మ చేతిలోంచి బుట్టలందుకొన్నాడు శ్రీనివాసయ్య.

"పదండమ్మగారూ! తొరగా ఎల్లకపోతే చీకటిపడుతుంది" తొందర పడుతున్నాడు సింహాద్రి.

శ్రీనివాసయ్య స్టేషన్ మాష్టరు చేతిలో టిక్కెట్టుంచి స్టేషన్నుండి బయటకు నడిచాడు.

వేపచెట్టుకిందున్న ఎద్దులు పరిగడ్డి మేస్తున్నాయి. బండికి కాడి కట్టాడు సింహాద్రి. బండ్లో గడ్డిపోచర్లి సర్ది దాని మీద జంపుఖానా పరిచాడు. శ్యామల, శ్రీనివాసయ్య దంపతులు కూచున్నాక సింహాద్రి తొట్లో కూచుని పగ్గాలు చేతికి తీసుకున్నాడు. బండి కదిలింది.

సాయంకాలం నాలుగున్నర దాటింది. ఎండ పొడ తగ్గలేదు. వీస్తున్న గాలి చల్లగా లేదు. వేడిగా వుంది. ఎందుకో మరి వేపచెట్టు మీదున్న కాకులు తెగ అరుస్తున్నాయి.

ఆకాశానికి ఎర్రటి రంగు పులుముతున్నాడు సూరీడు.

రోడ్డంతా ఎర్రటి దుమ్ము, బండి వెనగ్గా దుమ్ము

ఎడ్ల మెడల్లో మువ్వలు గలగల మంటూ శబ్దం చేస్తున్నాయి లయబద్ధంగా.

"సింహాద్రీ! అయ్యగారు పట్నం నుండి వచ్చారా?"

"లేదండయ్యా! అల్లుడుగోరికి రోగమింకా తగ్గలేదుటండి, ఓ వారం రోజుల్లో వస్తానని అమ్మగోరికి వుత్తరం రాశారయ్యా."

"అలాగా"

"ఏం జబ్బండీ! అంటూ రామలక్ష్మమ్మ అడిగింది.

జబ్బు వివరాలు గురించి, దాన్ని పట్టుకున్న చౌదరిగారి అల్లుడుగారి గురించి విశదీకరించారు శ్రీనివాసయ్య.

శ్యామల చూపంతా తుమ్మచెట్టు మీద కూచున్న కొంగల పై వుంది.

"ఏహే!" అంటూ చురకేశాడు చర్నకోలతో సింహాద్రి ఎలపటి దానిమీద.

బండి వేగం పుంజుకుంది.

"పంతులుగోరు ఎవరింట్లోను భోంచేయరండమ్మగోరూ! పాపం చాల కష్టపడిపోయారు యిన్నాళ్లూ."

రామలక్ష్మమ్మ ఓరకంటతో శ్రీనివాసయ్య వైపు చూస్తూ చిరునవ్వు విదిలించింది. ముత్యాలు రాలాయి, దోసిలి పట్టాడు శ్రీనివాసయ్య.

## ఇంటర్ సైన్స్ విద్యార్ధులారా!

మీరు ఇంతవరకు కనీ వినని "వింతలు విశేషాలు" కల 20 పేజీల పుస్తకాలకి 50 పైసలు చార్జి వెంటనే పంపండి. జనవరి 1 తర్వాత పంపబడును. కాపీలు కొద్దిగా కలవు.

వివరాలకు:

**రవి కళాశాల** బ్రాడీపేట గుంటూరు-2

---

**సరిక్రొత్త యవ్వనమునకు సంప్రదించండి**



భారత ప్రఖ్యాత సెక్స్ స్పెషలిస్ట్ డా॥ రాయ్ 30 సంవత్సరముల అనుభవముతో, వ్యక్తిగత గుప్తరోగములక్కు అసమానమైన, శాస్త్రీయమైన చికిత్స చేయుదురు. జీవితములో ఆరోగ్యమునకు, యవ్వనమునకు ఆధునిక విద్యుత్ పరికరములతో ఉత్తమ చికిత్స చేయుదురు.

Dr. RAI (SEX SPECIALIST)

సమయం: ఉదయం: 8-00 గం॥ లనుండి 1-00 గం॥ వరకు
సాయంత్రం: 1-00 గం॥ లనుండి 8-30 గం॥ వరకు

✻ ఆదివారం సెలవు లేదు ✻

**రాయ్ మెడికల్ హాల్**

సెయింట్ మేరిస్ రోడ్-మనోహర్ టాకీస్ ఎదురుగా
సికింద్రాబాద్ PHONE: 76795

---

**బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!**
**స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి**

**లోధ్ర**

75 సంవత్సరములకు పైగా సుఖజీవనమునకు లోధ్ర టానిక్‌ను వాడిన స్త్రీలు ఎందరో!




ఉచిత వైద్య సలహాకు ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.

పేరు________
విలాసము________
________PIN________

**కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్** రాయపేట, మద్రాసు-14

ఏజంట్లు: సీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికిందరాబాద్ —


# పరిష్కారం

బండి కదులుతూంది వేగంగా, ఎండిన రేగటి గడ్డల మీద ఎడ్లు నడుస్తూంటే గిట్టల చప్పుడవుతున్నాయి. ఎండిపోయిన చెరువులో ముళ్లచెట్ల మీద వాలుతున్నాయి పిట్టలు కిచకిచమంటూ.

ఇంకా ఎంతసేపు ప్రయాణమన్నట్లు చూసింది రామలక్ష్మమ్మ. రెండుమైళ్ల దూరం వుంటుందని, ఇంకో అరగంటకు గాని చేరలేమని చెప్పాడు శ్రీనివాసయ్య.

కళ్లు మూసుకుంది రామలక్ష్మమ్మ అలసటగా. అప్పటికే ఆమె ఒడిలో జారిగిల పడి నిద్రపోతోంది శ్యామల.

శ్రీనివాసయ్య ఓ బడి పంతులు, బ్రతక లేక బడి పంతులు కాలేదు. ఇంటి దగ్గర పొలం, పుట్రా వున్నాయికాని చదువుకున్నందుకు ఏదో సార్థకత ఉండాలని యీ వుద్యోగాన్ని వెలగబడుతున్నాడు. ఇంటిదగ్గర కావాల్సిన మంది, మార్బలము వుంది పొలాల్ని చూసుకునేందుకు. ఒక నెలరోజుల క్రిందటే కృష్ణాపురానికి బదిలీ అయ్యాడు. మంచి మాట, అణుకువ, మంచి నడవడికవల్ల వూళ్లోవాళ్లకు దగ్గరయ్యాడు.

శ్రీనివాసయ్య మితభాషి. వూరి రాజకీయాల్లో తల దూర్చక తన పనేమిటో తను చూసుకుంటూ ప్రతిఒక్కరిని ఖులాసాగా పలకరిస్తు కాలం గడుపుతువ్న శ్రీనివాసయ్య ఆ వూరి మోతుబరి, మునసబు గారైన చౌదరిగారికి ఆప్తుడయ్యాడు. చౌదరిగారిలో మంచితనం, దానికి మించిన పెద్దరికము వున్నాయి. శ్రీనివాసయ్యను ఒకరోజు పిలిపించి, అతడి గురించి వివరాలు తెలుసుకుని, తన యింట్లోనో కుడివైపుగా మూడు గదులున్న ఓ భాగాన్ని యిచ్చి, కుటుంబాన్ని తెచ్చుకోమన్నాడు చౌదరి. ఇంటి అద్దెగా నెలకు ఒక్కరూపాయి యివ్వమన్నారు చౌదరిగారు.

శ్రీనివాసయ్య ఒప్పుకోలేదు.

"సరేనండి పంతులుగారూ! మా అమ్మాయి నీరజకు 'ప్రవేటు' చెప్పండి. నెలకు పాతిక యిస్తాను. మా యింటికి అద్దె ఎంతో తెలుసా! ఇరవై ఆరు రూపాయలు, సరేనా?" అంటూ ఒక ఒప్పందాన్ని సమకూర్చారు.

శ్రీనివాసయ్య ఏమీ చెప్పలేక సరేనన్నట్లు


( 60 వ పేజీ చూడండి )

డా॥ పి. వి. కె. రావ్, B. A.,

వైద్య విద్వాన్, వైద్యాచార్య, సెక్స్‌స్పెషలిస్ట్.

వివాహము నాయిదా వేయ నవసరం లేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్రస్ఖలనములకు ఆయుర్వేద చికిత్స.

పోస్టుద్వారా చికిత్స కలదు



ధన్వంతరి క్లినిక్,

టి. బి. రోడ్, తెనాలి.

ఫోన్ : 700 1010.



TEST PAPERS

For only Guide Cost Now Available

Namaste books PRESENTS

Sai Made easy Series

GUIDE-CUM-TEST PAPERS(ENGLISH MEDIUM)

1982-83 Editions

PHYSICS R.Chalapathi Rao's First Year 14.00. 2nd.Year 14.00

CHEMISTRY First Year 10.00. 2nd.Year

BOTANY Dr. T. S. Rama Rao's First Year 14-00. 2nd.Year 12.00

ZOOLOGY T.V.SivaSastry's First Year 14-00. 2nd.Year 14-00

CIVICS M.V.L.Narasimha Rao's First Year 9.00 2nd.Year

Dr.T.Divakara Rao's

Balance of One Rupee only. So Postage is Free.

namaste books

SARVODAYA PUBLISHERS

VIJAYAWADA-520002 Phone 74645



మీకు బేబి/బాబు కావాలా



ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలతో నిరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతానవతులయి ఇచ్చినయోగ్యతా పత్రములు గలవు. స్త్రీ పురుష వంధ్యాదోష నివారణా నిపుణులు. ఉచిత వివరములకు:

శ్రీ నాగార్జున మూలిక కుటీరం,

రామాలయం వీధి, తెనాలి—2. | 2వ లైను, కేదారేశ్వరపేట, విజయవాడ-3.


# పరిష్కారం

(10వ పేజీ తరువాయి)

అంగీకరించాడు:సంసారంవచ్చేవరకు తనింట్లో భోజనంచేయమన్నారు చౌదరిగారు... తనకు వంటవచ్చునని,తిండిగురించి ఏ బాధ లేనట్లు చెప్పారు శ్రీనివాసయ్య. చౌదరిగారింట్లో చేరాక, అంతవరకు పుట్టింట్లో వున్న రామలక్ష్మమ్మకు ఓ వుత్తరంలో తను ఓ వారం రోజుల్లో వస్తున్నానని,కృష్ణాపురానికి వచ్చేందుకు సిద్ధంగా వుండాలని రాశారు శ్రీనివాసయ్య. శ్రీనివాసయ్య తన అత్తగారింటికి బయల్దేరే రోజే, చౌదరి గారికి హైదరాబాద్‌లో పంజేస్తున్న పెద్ద అల్లుడిగారికి ఒంట్లో బాగోలేదని, వున్నపళంగా బయల్దేరి రమ్మని వుత్తరంవచ్చింది. అపూటే హైదరాబాద్‌కు వెళ్ళి పోయారు చౌదరిగారు.

సింహాద్రి ఏవో కబుర్లు చెప్తూనే వున్నాడు బండి కదులుతూనే వుంది!ఆ గాలి కబుర్లకు 'వూ'కొడుతున్నాడు శ్రీనివాసయ్య. అప్పుడు సాయంకాలం ఆరుగంటలు అయ్యాయి. మసకచీకటి మెల్లగా ప్రవేశిస్తోంది.

"అదుగోనే కృష్ణాపురం" అంటూ శ్రీనివాసయ్య నిద్రపోతున్న రామలక్ష్మమ్మను భుజంతట్టి లేపాడు. కళ్ళు నులుముకొని చూసింది.

పెద్ద చింతతోపు... ఎత్తులో కనపడింది కృష్ణాపురం. పెంకుటిళ్ళు, గుడిశలు, మట్టిమిద్దెలు మించి కనపడుతోంది చౌదరిగారి మేడ.

ఇంకో ఐదునిముషాల్లో బండి వూళ్ళోకి ప్రవేశించింది. ఎదురుపడ్డవాళ్ళు శ్రీనివాసయ్యకు నమస్కారాలు పెడ్తూనే వున్నారు. ఇళ్ళలోంచి బయటికొచ్చిన ఆడంగులు బండి లోనికి చూపులు నిలుపుతున్నారు. అదో రకమైన సిగ్గుతో రామలక్ష్మమ్మ తలదించుకుంది. చౌదరిగారింటిముందు బండి ఆగింది. శ్యామలను నిద్ర లేపింది రామలక్ష్మమ్మ. ముందుగా శ్రీనివాసయ్య దిగాడు. వెంట రామలక్ష్మమ్మ, శ్యామల దిగారు. సింహాద్రి ట్రంకు పెట్టెను, బుట్టల్ని బండ్లోంచి దింపి లోనికి తీసుకెళ్ళాడు వాటిని.

చౌదరిగారిభార్య అనసూయమ్మ,కూతురు నీరజ వచ్చి రాజ్యలక్ష్మమ్మ, శ్యామల్ని ఆప్యాయంగా యింట్లోకి తీసుకెళ్ళారు. అందరికీ వేడివేడి పాలు యిచ్చింది అనసూయమ్మ.అప్పటికే పూర్తి చీకటి పడింది. అనసూయమ్మ వంట ప్రయత్నాలు చేయబోయింది. రామలక్ష్మమ్మ పడనివ్వలేదు. ఆరోజు సోమవారం అని, రాత్రికి వుపవాసమని చెప్పి సర్దింది. శ్యామల, నీరజ ఒకేయీడుపిల్లలు. అప్పుడే చూపుల్లోంచి మాటల్లోకి, మాటల్లోంచి ఆటల్లోకి దూరిపోయారు.శ్యామలకు ప్రయాణం బడలికేలేదు. నీరజతో వామన గుంటలు ఆడుతూ కూచుంది రామలక్ష్మమ్మ వాళ్ళకు కావాల్సిన అన్ని సదుపాయాల్ని ఏర్పాటుచేసింది అనసూయమ్మ.

ఒకే యింటివాళ్ళుగా మెలగసాగారు రెండు రోజుల్లోనే.

శ్యామలదగ్గరే కాలమంతా గడుపుతోంది నీరజ.

వారం రోజులు గడిచాయి. చౌదరిగారు రాలేదు. పోనీ వుత్తరం కూడ రాయలేదు. అనసూయమ్మ కంగారుపడుతూంటే శ్రీనివాసయ్య హైదరాబాదుకు చౌదరిగారి పేరన ఉత్తరం రాశారు, అల్లుడుగారి ఆరోగ్య సమాచారాలన్నీ తెలుపమంటూ...

ఆరోజు శ్రావణ శుక్రవారం... వరలక్ష్మీ వ్రతం. శ్యామలకు తలంటిపోసి,పట్టుబట్టలు వేసి, మెడలో ఒంటిపేట డాలరు గొలుసు వేసింది రామలక్ష్మమ్మ. కాటుక రేకుల మధ్య అరవిచ్చుకున్న కలువపూవుల్లాంటి కళ్ళతో, బంగారు రంగుతో వరలక్ష్మిలా మెరసిపోతోంది శ్యామల. ఎందుకైనా మంచిదని, శ్యామల బుగ్గమీద కాటుకతో దిష్టిబొట్టు పెట్టింది రామలక్ష్మమ్మ.

శ్యామల, నీరజ ఎదురూగ్గా వుండే ఇసుక దిబ్బలమీద కూచుని గుజ్జనగూళ్ళు కట్టుకుంటూ ఆడుకుంటున్నారు. కొత్తబట్టల్లో మెరిసిపోతున్న శ్యామలను చూస్తూంటే నీరజకు అదోలా వుంది! చిన్నారి మనసులో ఈర్ష్యలాంటి భావన కలిగింది! ఎంత బావుంది గొలుసు ... ఆ డాలర్‌లో లక్ష్మి బొమ్మ ఎంత అందంగా మెరుస్తోందో!

"శ్యామలా! గొలుసు నీదేనా?"

"అవును! మా తాతయ్యగారు చేయించారు... బావుందా?"

"చాల బావుంది! డాలర్‌కూడ బావుంది"

"ఇల్లాంటిది నీకు లేదా?"

"గొలుసులు చాల వున్నాయి! కాని యీలాంటిది లేదు... నాకిస్తావా?"

"ఊహూ! వాకుండేది ఒక్కటేగా! నీకిస్తే మా అమ్మ తిట్టదూ"

"మీ నాన్నగార్ని యింకోటిచేయించమను"

"అలాగే! మా నాన్నగారు చేయించి యిచ్చాక గుండ నీకిచ్చేస్తాను. సరేనా?"

"సరేలే!"

"ఏమ్మా! కోపం వచ్చిందా?"

"మరి నాకెందుకు కోపం! అయినా నేనో సారి చూసిస్తాను. ఇవ్వవూ"

"తీసుకో మరి" అంటూ మెడలోంచి గొలుసు తీసియిచ్చింది శ్యామల.

"బావుందా!" అంటూ నీరజ తన మెళ్లో గొలుసు వేసుకొని మురిసిపోయింది.

"అబ్బో! చాల బావుంది!"

"నీకయితే చాలా బావుంది. నీవు బంగారు బొమ్మలా వుంటావట! నేను—నల్ల మొద్దును నాకేం బావుంటుంది?"

"అదేంలేదు నీక్కూడ బావుంది"

నీరజ మెడలోంచి గొలుసు తీసింది. శ్యామలతో మాట్లాడుతూనే యదాలాపంగా గొలుసును పైకి విసిరి, దోసిట్లో పట్టుకుంది.

ఇంకోసారి...మరింకోసారి...

మళ్లీ అలా అలా పైకి విసిరేస్తోంది గొలుసును! పట్టుకుంటోంది! అదో ఆటగా వుంది నీరజకు!

వద్దంటోంది శ్యామల. ఎక్కడ పడిపోతోందోనని భయంగావుంది శ్యామలకి!

నీరజ వినడంలేదు!

మరింత పైకి ... ఇంకా పైకి ... ఉష్ కాకి... గొలుసు నీరజ చేతిలో పడలేదు... ఆకాశంలోనే మాయమయింది.

నీరజ తిక్క మొహం పెట్టింది! శ్యామల ఏడుస్తోంది!

ఇద్దరూ ఇసుకలో వెతికారు. దొరకలేదు. శ్యామల మరింత గట్టిగా ఏడుస్తోంది.

"ఏమయిందమ్మా!శ్యామూ!" అంటూ అప్పుడే స్కూలు నుంచి వస్తున్న శ్రీనివాసయ్య కంగారుగా పిల్లలు ఆడుకుంటున్న యిసుక దిబ్బల మీదకొచ్చాడు. నాన్నను చూస్తూనే శ్యామల మరింత బెంబేలుపడుతూ శ్రీనివాసయ్యను చుట్టుకుంది! చిన్నారి కళ్ళు ఎర్రబడి, ముక్కుపుటాలు ఎగురుతున్నాయి. శ్వాస ఎగదన్నుతోంది.

"చెప్పమ్మా! ఏమయింది?"

శ్యామల ఏడుస్తూందేగాని జవాబుచెప్పడం లేదు. నీరజ భయంతో పిడచగట్టుకుపోయినట్లుంది.

"నీరజా! నీవన్నా చెప్పమ్మా?"

నీరజకళ్లల్లో కూడ నీళ్లు తిరుగుతున్నాయి. కళ్ళకు కాటుక ఎక్కువయిందేమో, కళ్ళు తుడుచుకుంటున్నప్పుడు కాటుకంతా అనల్లటి ముఖాన్ని మరింత అసహ్యంగా చేసింది.

శ్రీనివాసయ్య పిల్లలిద్దర్ని దగ్గరకు తీసుకుని బుజ్జగించాడు. శ్యామలకు ఎక్కిళ్ళు పట్టాయి.

"మాష్టారూ! శ్యామూ డాలర్ గొలుసు తీసి పైకి విసిరేస్తూ ఆడుకుంటున్నామండీ! అదెక్కడో పడిపోయింది! ఎంత వెతికినా దొరకలేదు!" అంది నీరజ ఏడుపుగొంతుతో.

"అంతేనా!" అంటూ శ్రీనివాసయ్య కొంచెం నెమ్మదిపడ్డాడు.

"ఏమయింది పంతులుగారూ!" అంటూ సింహాద్రి ప్రవేశించాడు రంగంలోకి.

"ఏమమ్మా!శ్యామూ! గొలుసుకోసం ఏడుస్తున్నావా? ఛీ! ఛీ!! మీరు సరిగా వెతికారో లేదో? ప్రక్కకు పదండి ..." అంటూ శ్రీనివాసయ్య దుబ్బుగా కనపడిన చోటల్లా వంగి చేతుల్తో కెలికాడు. సింహాద్రికూడ వెతికాడు. లాభం లేకపోయింది. ఇంతలో నాగవల్లి, సుంకురెడ్డి, ఎల్లమందయ్య...ఎందరో వచ్చారు. సంగతి తెలిసి, రామలక్ష్మమ్మ, అనసూయమ్మ కూడ వచ్చారు. ఇసుకను తూర్పారాపట్టారు. చుట్టు ప్రక్క లంతా చూశారు— ఊహూ!

నీరజను 'ముదనష్టపుముండ' అంటూ అనసూయమ్మ రెండు దులపబోయే సరికి "పోనీలేండి అక్కయ్యగారూ! ఏదో చిన్న పిల్లలు! వాళ్లకు యిలా జరుగుతుందని తెల్సి చేశారా ఏమిటి?" అంటూ రామలక్ష్మమ్మ వచ్చి నీరజను అడ్డుకుంది. ఆ పిల్లలిద్దరి భుజాలమీద చేతులు వేసి అనునయంగా మాటలు చెప్తూ యింటికి తీసుకొచ్చేసింది రామలక్ష్మమ్మ.

సింహాద్రి యింకా వెతుకుతూనేవున్నాడు. ఓ గంటయ్యాక వచ్చిచెప్పాడు ఎక్కడా దొరకలేదని...


శ్రీనివాసయ్య యింట్లో వరలక్ష్మీవ్రతం అస్తవ్యస్తంగా జరిగింది. శ్రావణ శుక్రవారం రోజు గొలుసు పోవడానికి అశుభానికి సూచనేమోనని రామలక్ష్మమ్మ భయపడింది. కాని శ్రీనివాసయ్య ఆమె భయాన్ని తన మాటల చాకచక్యంతో పోగొట్టాడు.

అనసూయమ్మ సందు దొరికినప్పుడల్లా నీరజను తిట్టిపోస్తూనేవుంది. రెండుమూడు రోజులయ్యాకగాని వాతావరణం సరిపడలేదు ఆ రెండు కుటుంబాలకు.

శ్యామల, నీరజ గొలుసు గొడవ మరచిపోయి మళ్లీ ఆటల్లోకి, పాటల్లోకి పడిపోయారు!

"నగ దొరికిందా? ఎలా పోయింది? సరిగా వెతికారా? చౌదరిగారి అమ్మాయి పోగొట్టిందట గదా?" అంటూ వూళ్లో జనం శ్రీనివాసయ్యను ప్రశ్నిస్తూనే వున్నారు... పరామర్శిస్తూనే వున్నారు. వాళ్ళకు జవాబులు చెప్పలేక సతమతమయ్యాడు శ్రీనివాసయ్య కొద్ది రోజులపాటు.

వారం రోజులు తర్వాత చౌదరిగారు హైదరాబాద్ నుండి వచ్చారు. అల్లుడుగారికి ఏదో చిన్న ఆపరేషన్‌తో ఆరోగ్యం కుదుటపడిందని చెప్పారు చౌదరిగారు. చౌదరిగారికి గొలుసు సంగతి చెప్పింది అనసూ



సినీతారలు

మీకు నచ్చే నలుగురి తారల సెక్సు ఫొటోసెట్ 10 రూ. మీరు మెచ్చే ఒక నటి,నటుడి ఫొటో సెట్ 5 రూ. నటీనటుల అడ్రసులగల డైరీ 2 రూ. కావలసినవారు M.O. చేయుండి.

వై.కె.మూర్తి

దాసరివారివీధి, విజయవాడ. 2


## గ మ ని క

గేయాలు పంపేవారు వాటితో తపాలా కార్డు జత పరచవలసి వుంటుంది. గేయాలు త్రిప్పి పంపబడవు. గేయాలు, కవితలు సాధ్యమైనంత క్లుప్తంగా వుండటం మంచిది.

సం.


## శు భ వా ర్త

శుక్ల నష్టం, వీర్యం పల్చబడుట, స్వప్నదోషం మొదలగు సమస్త వీర్య దోషములను దూరం చేయుటకు వీర్య వృద్ధి చూర్ణం వాడండి. వీర్యమును చిక్కబరిచి శరీర పుష్టినిచ్చి వుత్సాహవంతంగా చేయును. శరీర బలహీనతను దూరం చేయును అశ్వగంధ, రత్నపురుష, శిలాజిత్తు మొదలగు విలువైన ఆయుర్వేద మందులతో చేసినది. 30 మోతాదులు 15 రోజులకు రు. 6. ముందుగా M.O. చేసిన పోష్టు ద్వారా పంపబడును.

మూలవ్యాధి, లూటి, భగంధరములు ఎంత దీర్ఘకాలమునుండి వున్నను ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును. స్వయంగా సంప్రదించవలెను.

శ్రీ దుర్గా కామఖ్యా క్లినిక్,


లంకాపీర్ పంజా సెంటర్, త్రేతేస్వామి పిళ్లే వీధి, వించిపేట, విజయవాడ—1.


## ప రి ష్కా ర ం

యమ్మ! మనసులో నొచ్చుకున్నాడు చౌదరి గారు! శ్రీనివాసయ్యను తన గదిలోకి పిలిపించాడు

"చూడండి చౌదరిగారూ! మీరు నన్ను ఎందుకు పిలిపించారో నాకు తెలుసు! గొలుసు విలువ యిస్తాననో లేక అలాంటి డాలర్ గొలుసు చేయిస్తాననో చెప్పేందుకు ... అంతేగా! నీరజ, శ్యాము ఇద్దరూ మాకు సమానులే! గొలుసుకేముంది? పోతేపోయింది! మన స్నేహానికి విలువ కట్టాలంటే మాత్రం కట్టండి! అంతేగాని గొలుసు సంగతిఎప్పుడూ నా దగ్గరకు తీసుకురాకండి ఇంతకంటే మీకు నేనేం చెప్పలేను" అంటూ శ్రీనివాసయ్య ఆ గదినుండి వెళ్లిపోయాడు.

చౌదరిగారు ఏం చెప్పాలో తెలియక, నోటి మాటరాక స్తబ్ధుడయిపోయారు. ఆరోజు రాత్రి అనసూయమ్మ వచ్చి, రామలక్ష్మమ్మతో చౌదరిగారి అభిప్రాయాన్ని చెప్పి నచ్చచెప్పపోయింది కాని లాభంలేకపోయింది.

Stata's-NIA-410/84 C.Tel




# అవిశ్వాసం

ఏ పని జరగడానికయినా విశ్వాసం — అంటే నమ్మిక మిక్కిలి అవసరం. దాని పైని విశ్వాసం లేనియెడల మన ప్రయత్నంలో ఎట్టి లోపమూ లేకపోయినా పని జరగడం కష్టం. నమ్మించి విషం తాగించ వచ్చును గాని నమ్మించలేక పాలను కూడా తాగించలేమనే సామెత ఉండనే ఉన్నది.

మనకు విశ్వవిఖ్యాతాలయిన దేవాలయాలు చాలా ఉన్నవి. అందులో ప్రతిష్ఠింపబడిన దేవతలు లక్షల కొలది భక్తుల హృదయాలను ఆకర్షిస్తూ ఉన్నారు. మొక్కుబడులు చెల్లిస్తున్నారు. ముడుపులు కడుతున్నారు. కోరికలు కోరుకొంటున్నారు. సఫలతను పొందుతున్నారు. ఇట్టి భక్తులలో ప్రాచీనపు విశ్వాసాలుగల వృద్ధులేకాదు, నవీన విజ్ఞాన శాస్త్రంలోను సాంకేతిక శాస్త్రాలలోనూ నిపుణులైన — పాశ్చాత్య సంప్రదాయాన్ని అనుసరించిన యువతరం వారూ ఉన్నారు. మొక్కుబడులు మొక్కుకొని, వాటి ఫలితాన్ని అనుభవించి, తర్వాత ఎగనామం పెడితే దాని వల్ల కలిగే అనర్థాలూ కనబడుతూ ఉన్నాయి. దీన్ని కాదనేవారు చాలా తక్కువ. ఆ విగ్రహాలు సాక్షాత్తు భగవన్మూర్తులే అనే విశ్వాసం గల వారి విషయమే యీ చెప్పినదంతా.

ఇక దేవాలయాలలో ఉన్నవి కేవలం శిలా ప్రతిమలే! అనే అవిశ్వాసం కలవారికి అవి ఆ రీతిగానే కనబడతాయి. జరిగేదంతా ప్రకృతి సిద్ధమే అని, జరిగేదానికీ భగవంతునికీ ఏలాటి సంబంధమూ లేదని వారి అభిప్రాయం.

తమ యందు విశ్వాసం కలగడానికి కొందరు ఏ విధంగానో కొన్ని శక్తులు సంపాదించి, ప్రజలను వ్యామోహపరచి, తమ్మూలంగా లాభాలు పొందుతూ ఉంటారు. ఇది యీ మధ్య కొన్ని ప్రాంతాలలో జరుగుతూ ఉన్నది. ఆ శక్తులు తాత్కాలికాలే. కొన్నాళ్లకు ఆ విశిష్టవ్యక్తులు మామూలు వ్యక్తులుగానే ఉండిపోతారు. ఇటువంటి వారి మూలంగానే అవిశ్వాసం ఏర్పడుతూ ఉంటుంది. మహాత్ముల మీద నమ్మకం పోవడంతో, సహజంగా అద్భుత శక్తులు కలిగి, స్వార్థం విడిచి ప్రజాహితం కోరేవారిపైని కూడా అవిశ్వాసం ఏర్పడుతుంది ఒకరిని విశ్వసించినప్పుడుగాని, విశ్వసించనప్పుడుగాని బాగా ఆలోచించిన తర్వాతనే ఒక నిర్ణయానికి రావాలి కాని కారణం లేకుండా ఎవరినీ నిందించకూడదు. నిర్ణయానికి ముందు ఆయా వ్యక్తులను గురించి బాగుగా తెలిసికో వలసి వుంటుంది.

వ్యక్తుల విషయం ఎలాగున్నా భగవంతుని పట్ల మాత్రం అవిశ్వాసం ఉండకూడదు. తాను నమ్మిన దేవుడు తనకు తప్పక మేలు చేస్తాడు. ఈ విషయాన్ని గుర్తించి, వ్యక్తులు నిష్కల్మష హృదయంతో దేవాలయ విగ్రహాల్లో భగవంతుని దర్శించిన పక్షంలో కృతార్థులు కాగలరు.

---

నెలరోజులు గడిచాయి. గొలుసు సంగతి మరుగునపడింది. ఆ రోజు సాయంకాలం వడ్లను బియ్యం ఆడించడానికి బస్తాల్ని మరకు తరలిస్తూంటే ఓ బస్తా కింద పడి వున్న డాలర్ గొలుసుమీద చౌదరిగారి దృష్టి పడింది. గొలుసుతోబాటు చిన్న మట్టిగాజుల ముక్కలున్నాయి! అవి నీరజవి ... అప్పుడు ఆ గదిలో చౌదరిగారు ఒక్కరే వున్నారు. మెల్లగా వంగి, గొలుసును అందుకుని లాల్చీ జేబులో వేసుకొన్నారు ముందు గదిలో మనిషి వచ్చినట్లు చప్పుడయింది. ఆ వచ్చింది నీరజ. బస్తాల వెనక్కా దాక్కొన్నారు చౌదరిగారు వస్తూనే నీరజ ఆ బస్తా కిందుగా నేలమీద చూపు నిలిపింది. ముఖం వెల్లనయింది. ఖంగారు, భయంతో ఆ గదిలోంచి నీరజ బయటకు పారి పోతుండగా ...

“ఏం నీరజా! గాదె గదిలోకి వచ్చావ్?” అంటూ చౌదరిగారు బస్తాల మాటు నుండి వెలుపలికి వచ్చారు.

“వూరికే నాన్నా! గదిలో మీరున్నారో లేదోనని అమ్మ చూసిరమ్మంది' 'తడబటుతో వణికింది నీరజ.

ఉన్నట్లుండి గంభీరులయ్యారు చౌదరి గారు.

“నీరజా! శ్యామల గొలుసు తీశావ్ కదూ!” కోపంగా పలికింది కంఠం.

“ఏ గొలుసు నాన్నా!”

“నన్ను బుకాయించకు నీరజా! గొలుసు మాయం చేసి యీ బస్తా క్రింద దాచావ్ కదూ!”

# ప రి ష్కా ర ం

"అబ్బే! నేను తీయలేదు, నా కేం అవసరం."

"చంపేస్తా! దరిద్రపుదానా! చెడబుట్టావ్ కదే! నిజం చెప్పు, లేకపోతే తాట వలుస్తా" అంటూ నీరజ చెంప మీద ఛెళ్లు మనిపించారు. "నిజం చెప్పు చంపేస్తా లేకపోతే" అంటూ వీపు మీద యింకో దెబ్బ వేశారు.

ఆ దెబ్బల తాకిడికి తట్టుకోలేక నిజం చెప్పేసింది నీరజ. శ్యామలతో ఆడుకుంటు న్నప్పుడు గొలుసును ఎలా పైకి విసిరేసిందో, దాన్ని తన జాకెట్‌లో ఎలా దాచిందో, గాదె గదిలో వడ్లబస్తాల కింద ఎలా తెచ్చి వుంచిందో, అన్నీ వివరంగా, ఏడుస్తూనే చెప్పింది నీరజ.

"ఇక నీవెళ్లు ... ఎవరికైనా యీ సంగతి చెప్పావా ప్రాణం తీస్తా!" అంటూ చౌదరిగారు నీరజ వీపు మీద యింకో దెబ్బ వేసి ఆ గదిలో నుంచి నీరజను పంపించి వేశారు.

చౌదరిగారి మనస్సంతా అదో రకమైన బాధతో విల విల లాడిపోయింది. ఈ గొలుసును శ్రీనివాసయ్యకు ఎలా అప్పచెప్పాలి? ఏమని చెప్పాలి! ఎక్కడ దొరికిందని చెప్పాలి? ఎవరు తీశారని చెప్పాలి? నీరజ దొంగతనం చేసిందంటే తన కెంత అవమానం? చౌదరిగారు ఆలోచిస్తూ తనో నిర్ణయానికి వచ్చాక, కళ్లు మూసుకుని పడుకున్నాడు ఆ రాత్రి.

ఆ వుదయం శ్రీనివాసయ్యను తన గదిలోకి పిలిపించి, ఏం మాట్లాడకుండానే అతడి గుప్పెట్లో డాలర్ గొలుసును వుంచి గుప్పెట మూసారు చౌదరిగారు ... శ్రీనివాసయ్య కళ్లల్లోకి దృష్టి నిలపారు. ఆ చూపుల్లో అర్థాల్ని పసికట్టి, ఆప్యాయతతో శ్రీనివాసయ్య, చౌదరిగారి చేతుల్ని నిమిరారు ... చౌదరి మనసులోని భావాల్ని చదివాడు శ్రీనివాసయ్య

ఇంకో వారం గడిచింది ...

"ఏవండోయ్!" అంటూ గావుకేక పెట్టింది రామలక్ష్మమ్మ.

"ఏంటే!" అంటూ దొడ్లో నుంచి పరుగులు తీశాడు శ్రీనివాసయ్య.

రామలక్ష్మమ్మ చేతిలో డాలర్ గొలుసు వేలాడుతోంది.

"అవునేవ్! మనదే! గట్టిసామ్మ్మ" అంటూ సంతోషంగా గొలుసును అందుకొన్నాడు.

"మరి పిల్లలు యిసుకలో పోగొట్టుకున్నా మన్నారు" అంది రామలక్ష్మమ్మ సంతోషం లోనే సంశయంగా

"పో నీ లే వే? అవన్నీ కెలక్క ... మర్చిపోయి తన బొమ్మలతోపాటు అలమార లోనే వుంచేసినట్టుంది శ్యామల. నేనిప్పుడే చౌదరిగారికి యీ సంగతి చెప్పి వస్తాను ... అనవసరంగా నీరజకు దెబ్బలు పడ్డాయి పాపం" అంటూ శ్రీనివాసయ్య అక్కణ్ణుంచి కదిలి చౌదరి గారి దగ్గరకు వెళ్లాడు...అతడి వెంట రామలక్ష్మమ్మ కదిలింది.

చౌదరిగారింట్లో ...

"చౌదరి గారూ! గొలుసు మా యింట్లోనే అలమారలో దొరికింది. శ్యామలే ఎక్కడో పడేసినట్టుంది ... మీ అందరి మనసు బాధ పెట్టాం, క్షమించండి ... స్కూలు దగ్గర కొంచెం పనుంది, మళ్లీ కలుస్తాను" అంటూ శ్రీనివాసయ్య... ప్రక్క గదిలో నిలబడి యిదంతా గమనిస్తున్న అనసూయమ్మ రామలక్ష్మమ్మను దగ్గరకు తీసుకొని ప్రేమగా నిమిరింది ఆప్యాయంగా.

చౌదరిగారు పరిస్థితి అంతా అర్థమై నట్టు, తన పరువును ఏ లాంటి మనస్పర్థలు కలగకుండానే కాపాడి, యీ సమస్యకు యింత సులభంగా పరిష్కారం చూపిన శ్రీనివాసయ్యకు తన మనసులోనే నివాళు లర్పించారు —

ఇక్కడో సంగతి చెప్పాలి.

ఆ రోజు రామలక్ష్మమ్మ ఆ పిల్ల లిద్దర్నీ యిసుక దిబ్బ నుండి యింటికి తీసుకొని వచ్చి నప్పుడే నీరజ జాకెట్లో గొలుసు వుండటం గమనించింది. చెప్తే పరిస్థితులు ఎలా దాపరిస్తాయో, ఏలాంటి సమస్యల్ని ఎదుర్కొనవలసి వస్తుందో! వూరు క్రొత్త... భయపడి రామలక్ష్మమ్మ కనీసం శ్రీనివాసయ్యకు కూడ చెప్పలేకపోయింది నీరజ గొలుసు దాచిందని ... కాలమే యీ సమస్యకు పరిష్కారం కల్గిస్తుందని ఎంతో ఆశగా యిన్నాళ్లు ఎదురుచూచిన రామలక్ష్మమ్మకు ప్రస్తుతం ఎంతో తృప్తిగా, సంతోషంగా వుంది. ★



సంతానము గర్భాశయ వ్యాధులు, సెక్స్ అంతరంగిక సమస్యలు, సుఖ వ్యాధులు, మొలలు, చర్మ వ్యాధులకు అనుభవ చికిత్స. పోస్టుద్వారాకూడా చికిత్స కలదు.

సరోజ నర్సింగ్ హోమ్,

డాక్టర్ యన్. సరోజిని, డాక్టర్ వి. మధు

H.O. కొత్తపేట చౌకు, కె. టి. రోడ్,

విజయవాడ—1.

బ్రాంచి: శీలంవారివీధి, జిన్నాటవర్, గుంటూరు.

షుగరు, ఉబ్బసమునకు ఉత్తమచికిత్స!

పాకెట్ ప్రెస్




పేర్లు, చిరునామాలు, ఉత్తరాలు, లేబిల్సు వగైరాలను దీని సహాయంతో ఇంట్లోనేచక్కగా ముద్రించుకొనవచ్చును సం.1రు.9-95 సం. 2రు.10-95 సం. 3. రు.11-95 స్పెషల్ రు.15-95, అత్యుత్తమమైనది రు.18-95 ఉత్తమ తరగతిలో మిక్కిలి పెద్ద సైజుది రు. 21—95 బెస్టు రు. 24—95 పోస్టేజి రు. 7-75.

PAUL AND COY (S.P.-10)
265/12/1/C
Gopal Lal Thakur Road Calcutta-36

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడెన్సా
విరేపనములతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!
7400 TG